


# నవభూమి

## జిల్లా అనుబంధం

05 సెప్టెంబర్,2025 శుక్రవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in





## ప్రభుత్వ పెద్దలను నిలదీసి అభివృద్ధి నిధులు సాధిస్తున్నా

- ❑ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ❑ పేదలకు గౌరవప్రదమైన ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం
- ❑ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**కొత్తగూడెం సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద వర్గాల సామాజిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని, పేదల సొంతింటి కల నెరవేరడంలో ఈ పథకం కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలంలో సుజాతనగర్, సింగభూపాలెం, గరీబీపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం సుజాతనగర్ రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో మంజూరిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే దృఢ సంకల్పంతో అక్రమాలకూ తావులేకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి మొదటిదఫా ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి గృహవసతి కల్పిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి నిధుల



మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అనునిత్యం శ్రమిస్తున్నానని, నిధులకోసం ప్రభుత్వాన్ని ఎదురించడానికైనా వెనుకాడబోనన్నారు. నాలుగు పంచాయతీల పరిధిలో 136మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిపత్రాలు అందించడం జరిగిందని, రూ.60లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా చుంచుపల్లి మండలంలోని ధన్బాద్, అంబేద్కర్ నగర్, రాంపూర్లో నిర్మించిన జిపి కార్యాలయాలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లక్ష్మీదేవిపల్లిలో రూ.24లక్షల వ్యయంతో నిర్మించిన జిపి కార్యాలయం మీటింగ్ హాల్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా విద్యానగర్, సారయ్య కాలనీల ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.70లక్షలతో వాటర్ ట్యాంక్, నూతన పైప్ లైన్ నిర్మాణం, పైపులైన్ల పొడగింపు పనులకు శంకుస్థాపన, విద్యానగర్లో రూ.5.22కోట్ల ఎల్డబ్ల్యూఈ నిధులతో నిర్మించిన



భవనంలో నర్సింగ్ కళాశాలను ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగిందని కూనంనేని తెలిపారు. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన ఇండ్లు నిర్మించడమే లక్షంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సొంత ఇల్లు పేదకుటుంబాల కల అని, ఆ కళను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని, కేంద్రం నుంచి ఆశించినంత సహాయం అందకపోయినప్పటికీ పక్కాగృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు నిర్విరామంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తానని పేరొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులునాగ సీతారాములు, ఆళ్ల మురళి, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కూచిపూడి జగన్, రజాక్, పూనెం శ్రీనివాస్, చింతలపూడి రాజశేఖర్, చీకటి కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, వట్టికొండ మల్లికార్జునరావు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు, తహసీల్దార్లు కృష్ణప్రసాద్, శిరీష, కృష్ణ, ఎంపిడివోలు



భారతి, అంకుబాబు, శుభాషిణి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పిఆర్ ఏఈ శివలాల్, నవీన్, రామకృష్ణ, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

- ❑ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ,బలరామ్
- ❑ చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని పిలుపునిచ్చిన సీఎండీ

**కొత్తగూడెం సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను




ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం.

## ముస్లిం యువకులకు గణేశ ఉత్సవ కమిటీ సన్మానం



**టేకులపల్లి సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి :** మండల కేంద్రం టేకులపల్లి లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సమీపంలో బ్రహ్మంగారి వీధిలో బి.ఆర్.ఎం.జి.వి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపాన్ని ఏర్పాటు చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. కాగా వీరికి ప్రారంభం నుండి ముస్లిం యువకులు కుల మతాలకు అతీతంగా అందరితో కలిసిమెలిసి ఉంటూ గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకల్లో షకిల్, సాదిక్, నజీర్, అస్లాంలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో గణేష్ ఉత్సవ కమిటీ వారు ఈ ముగ్గురు ముస్లిం యువకులను శాలువాలతో సన్మానించి గౌరవించారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుకొల్లూరి రామయ్య మృతి

### నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**గుండాల సెప్టెంబర్ 4 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ తిరుకొల్లూరి రామయ్య అనారోగ్య కారణంతో మరణించిన విషయం తెలుసుకుని వారి మృత దేహానికి కాంగ్రెస్ జెండాను కప్పి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మండల పొంగులేటి పాయం యువసేన కాంగ్రెస్ పార్టీ కో -ఆర్డినేటర్ ఖదీర్. ఈ సందర్భంగా రామయ్య ని అందరూ తమ ఇంటి పేరుతో కాకుండా పట్వారి రామయ్య గారనే సంభోదించే వారంటే ఈ ప్రాంతానికి వారు ఎంత సేవ చేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని ఒక కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిని కోల్పోవడం చాలా బాధాకరం అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి మరణం పార్టీకి గాని ప్రజలకు గాని తీరని లోటుగా భావించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య గారు, మండల ఏ ఎం సి డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, సీనియర్ నాయకులు మోకాళ్ళ బుచ్చయ్య, అబ్దుల్ నభి, పాయం గణేష్, నునావత్ రవి, యువజన నాయకులు ఈసం భద్రయ్య, పల్లపు రాజేష్, బొంగు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు బొబ్బిలి పవన్ కళ్యాణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 50వ డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ శరత్

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 4:** వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా 51 డివిజన్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో గురువారం కార్పొరేటర్ రాపర్తి శరత్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బురహాన్ పురం ప్రాంతంలో లింగనబోయిన సతీష్ వారి మిత్ర బృందం ఏర్పాటు చేసిన శ్రీ సాయినాథ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# ఉపాధ్యాయుడు దైవంతో సమానం

### ■ ఎంఈఓ సలాది రామారావు

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 4:** ఉపాధ్యాయుడు దైవంతో సమానమని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి బాధ్యతతో కూడుకున్నదని మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు అన్నారు. గురువారం మండల మండల విద్య వనరుల కేంద్రం ఆధ్వర్యంలో చింతకాని రైతు వేదిక నందు గురుపదోత్సవాన్ని మండల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు మాట్లాడుతూ పాఠశాలలు దేవాలయాలని ఉపాధ్యాయుడు దైవమని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని పునరుద్ధరించారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు చదువుకోవాలని సూచించారు. నైతిక విలువలు, నైపుణ్యం ,విద్య పట్ల అవగాహన పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని సూచించారు. ఎక్కడ ఉపాధ్యాయులు గౌరవించబడతారో అక్కడ విద్యారంగం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ సేవలను కొనియాడుతూ,సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యా బోధన గావించాలని సూచించారు. అనంతరం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయుల విభాగం నుండి



జడ్పీహెచ్ఎస్ కొదమూరు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరావు, పాఠశాల సహాయకుడు విభాగం నుండి జడ్పీహెచ్ఎస్ చింతకాని కొత్తూరు సీతారామరావు, పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల నుండి శ్రీమతి లక్ష్మి, సిహెచ్ వాసు శ్రీమతి వనజ, మౌనిక లను ఘనంగా సన్మానించారు. మండలంలో మొదటిసారిగా గురువు పూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు సన్మానించడం ఆనందంగా ఉందని సన్మాన గ్రహీతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు, డిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 4:** సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బేడ, బుడగ జంగాల కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలి

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 4:** కుటుంబాల పోషణ కోసం వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ జీవనం సాగిస్తున్న బేడ,బుడగ జంగాల కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గార్ల మండలం ముల్కనూరు లోని బుడగ జంగాల కాలనీ లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అధ్వర్యంలో స్దానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బేడ,బుడగ జంగాల కాలనీ వాసులు అత్యంత పేదరికాన్ని అను భావిస్తున్నారని, వృత్తి రీత్యా వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళి జీవనం సాగిస్తున్నారన్నారు. ఎన్ని ప్రభుత్వ అధికారంలోకి వచ్చినా వీరి జీవితాల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికి ఉండటానికి ఇండ్లు, సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యం వంటి మౌళిక వసుతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న పాలకులు పట్టించుకోకుండా కేవలం ఓట్ల కోసం చూస్తున్నారని మండి పడ్డారు.వృత్తి రీత్యా వివిధ



ప్రాంతాలకు వలస వెళ్ళకుండా జీవన భృతి కల్పించేందుకు ఎస్సీ కార్పోరేషన్ నుండి రుణాలు మంజూరు చేయాలని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు శారద కు అందించారు. ముందుగా స్దానిక సిపిఎం కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు పట్టణ పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, ఎస్.నాగరాజు,డి.ప్రవీణ్,కాలనీ పెద్దలు, నాయకులు సమ్మయ్య, సాయిరాం, యం. వీరన్న, బి. వెంకటేష్, సమ్మయ్య, రమేష్, లక్ష్మీ, కోటమ్మ, సరిత,ముత్తి లింగమ్మ, కొండల్, రవీందర్, సిద్ధాంతి, శ్రీను, రాములు, పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ పాలసీ కమిటీలో ముస్లింలకు స్థానం కల్పించాలి

## మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



**పాల్వంచ సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ పాలసీ కమిటీలో ముస్లిం వర్గాలకు చెందిన విద్యావంతులకు కూడా స్థానం కల్పించాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా గురువారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ విద్యా విధానాన్ని అమలు చేయడంలో, ఉద్యోగ అవకాశాలు, విద్యా నైపుణ్యం, డిజిటల్ విద్యా విధానం, కొత్త ఆవిష్కరణలు వంటి పలు అంశాలు అధ్యయనం చేయడానికి చైర్ పర్సన్ తో పాటు 6 గురు సభ్యులను నియమించగా, ముస్లిం వర్గానికి చెందిన వారికి ఒక్కరికి కూడా స్థానం దక్కలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14 శాతం ముస్లిం జనాభా ఉండడం, అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ద్వితీయ భాషగా ఉర్దూ చలామణి అవుతుండడంతో రాష్ట్రంలోని ముస్లిం విద్యావంతులకు అవకాశం కల్పిస్తే, మారుతున్న స్థితిగతులకు అనుగుణంగా, ముస్లిం సమాజం కూడా సాంకేతిక లక్ష్యాలను అధిగమిస్తుందని అభిప్రాయపడ్డారు. ముస్లిం సమాజం ముందుకు పోవాలంటే ముస్లిం విద్యావంతులకు ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ లో అవకాశం కల్పిస్తే తద్వారా రాష్ట్ర ముస్లిం యువకు దోహదకారి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేపు బార్ అండ్ రెస్టారెంట్లు బంద్

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 4:** గణేష్ సందర్భంగా ఈ నెల 6న కమిషనరేట్ పరిధిలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుండి సెప్టెంబర్ 7 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్‌లు, హోటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పంటలను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్



**టేకులపల్లి సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల పరిధిలోని బేతంపూడి గ్రామంలో అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో వ్యవసాయ పంటలను ఆయన పరిశీలించి వరి, మొక్కజొన్న, మిర్చి, టమాటో పంటలను గురించి ఆరా తీశారు. విత్తనాలు వేసిన నాటి నుంచి తిరిగి ఫలసాయం పొందే వరకు రైతు ఏ మేరకు పెట్టుబడి పెట్టడం జరుగుతుంది, ఆ తర్వాత పంట దిగుబడి వచ్చిన తర్వాత మార్కెట్లో అమ్మిన తర్వాత ఏ మేరకు లాభం వస్తుంది అనే విషయాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేస్తున్నటువంటి నీటి కుంటలు, చేపల పెంపకానికి అయ్యే వ్యయాల గురించి కూడా రైతులను ఆయన అడిగి వివరాలు సేకరించారు.

# వర్తక సంఘ శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి పందిరిలో
# ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

- పాల్గొన్న వందలాది మంది భక్తులు
- వెయ్యి మంది భక్తులకు అన్నదానం







**పాల్వంచ సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** వర్తక సంఘం ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రుల పందిరి యందు వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు ఘనంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి, శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, వెయ్యి మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండపంలో చిన్నారులు భగవద్గీత, భక్తి గీతాలు పాడారు, చిన్నారులందరికీ పెన్ను బాక్సులు బహుమతులు గా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, వర్తక సంఘం అధ్యక్షుడు పెండ్యాల కృష్ణమూర్తి, స్టేజి ఆర్గనైజర్ కంటాల రిత్విక్, కొత్తగుండ్ల సుబ్బలక్ష్మి, కుటుంబరావు, చవ్వ సంతోష్ కుమార్, వంకదార ఇందిరా, దీప్తి సౌజన్య, హరీష, నాగ, సునీత, మౌనిక, విజయ, సంకా రమ, భువన, బిందు, ఝాన్సీ, పద్మజ, సరోజ, రాణి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- ఎంపీడీవోకు వినతిపత్రం






**అశ్వాపురం సెప్టెంబర్ 4 నవభూమి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటి ఆధ్వర్యంలో ఈ మండల కేంద్రాలలో ఎంపీడీవోలకు వినతి పత్రాలు ఇవ్వటం జరుగుతా ఉన్నది. ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తను ఇచ్చినటువంటి వాగ్దానం ఏదైతే ఉన్నదో దాని కచ్చితంగా అమలు చేయాలని ఆ జీవో నెంబర్ 51 తక్షణమే సవరించాలని కేటగిరీల వారిగా పని ఉండాలి అని చెప్పేసి అని పెండింగ్లో ఉండబడినటువంటి నాలుగు నెలల వేతనాలు అడిగి తక్షణమే బడ్జెట్ ని కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తా అన్నావ్ అల్లే పంచాయతీ కార్మికులకు సంబంధించి రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని చెప్పేసి అని మేము కూడా డిమాండ్ చేస్తా ఉన్నాం అట్లనే పంచాయతీ కార్మికులకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తా అన్నావ్ మరణించిన కార్మికులకు దాన సంస్కారాలకు సంబంధించి పదివేలు 20,000 10000 ఇస్తానని 20000 ఇవ్వాలని చెప్పిందని చెప్తాను పండుగల సందర్భంగా చేసేటటువంటి క్రమంలో ప్రమాదాలు జరిగి మరణించినటువంటి కార్మికులకి 20 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని అట్లనే కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ సిబ్బందిని మొత్తం పర్మినెంట్ చేస్తానని చెప్పేసి అని చెప్పారు ఆ నేటికీ దాన్ని అమలు చేయలేనటువంటి పరిస్థితి ఉన్నది తక్షణమే ఆ పర్మినెంట్ చేయాలని చెప్పేసి అని ఆ విజ్ఞప్తి చేస్తాం గద్దల శ్రీనివాసు సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు, సిఐటియు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అటవీశాఖ ఉద్యోగినిపై దాడిలో ఐదుగురిపై కేసు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 04 (నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అటవీ శాఖ బి ఎఫ్ ఓ విజయలక్ష్మి పై గొత్తికోయ మహిళా దాడి చేసిన ఘటన లో పాల్గొన్న నిందితుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి ప్రకటించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలో ఎఫ్ బి ఓ కొలివలం విజయలక్ష్మి పాపకొల్లు బీట్– బీ పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు. రాసగాని గుట్ట కంపార్ట్మెంట్ నెంబర్ 31 ప్రాంతంలో గత నెల 29 వ తేదీన వాచర్ తేజావత్ రాము తో కలిసి విధులు నిర్వహిస్తుండగా ఆ ప్రాంతంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మారుజాతి మొక్కలను నరికి వేసి ఉండడాన్ని గమనించినారు.ఆ ప్రదేశము ఫారెస్ట్ కవర్ చేంజ్ పాయింట్ కనుక అట్టి ప్రదేశంలో మొక్కలు నాటవలసి యున్నది. అటవీ శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఇద్దరు కలిసి మొక్కలు నాటుచుండగా విషయాన్ని తెలుసుకున్న ఎలకలొడ్డు గ్రామానికి చెందిన మడి సీతారాములు,మడి ప్రవీణ్,మడి ముత్తమ్మ లు వచ్చి మొక్కలు నాటడానికి వీల్లేదు. ఇచట గుత్తి కోయలు ఇలానే చెట్లను నరికి సాగు చేసుకుంటారు. మీరు అడ్డ చెబితే మీ సంగతి చూస్తాం, మిమ్ములను చంపుతామంటూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి,విధులకు ఆటంకం కలిగించారు. పక్కనే ఉన్న గుత్తి కోయ మహిళ అయిన మడివి హిడిమా ను రెచ్చగొట్టి, తనపై దాడికి ఉసిగొల్పినారని,సదరు మహిళ రాయితో కొట్టి జుట్టు పట్టుకొని లాగి కింద పడేసింది. దాడి ఘటన వాచర్ వీడియో చిత్రీకరిస్తుంటే, వారంతా వాగు దాటి పారిపోయారు.కాసేపటికి బచ్చల నరసమ్మ అనే మహిళ కూడా తమ వద్దకు వచ్చి,దురుసుగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో దూషించి,చంపుతా అంటూ బెదిరించింది. అనుమతి లేకుండా పంటలు ఎందుకు వేశారని ప్రశ్నించినందుకు,తమను బూతులు తిట్టి రాళ్లతో కొట్టి గాయపరిచి,తమ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్య కొరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు ప్రకటించారు.

## పాకాల ఏటిపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 4:** గార్ల సమీపంలోని పాకాల ఏటిపై హైలేవల్ వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని బిజెపి మహిళా మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, సీతంపేట మాజీ ఎంపిటిసి గుండె బోయిన నాగమణి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంత్రి కి అందించిన వినతి పత్రం ప్రతులను గురువారం ఆమె స్థానిక విలేఖరులకు అందించారు. పాకాల ఏటిపై హైలేవల్ వంతెన లేక పోవడం తో దశాబ్దాలుగా మండలం పరిధిలోని రాం పురం, మద్ది వంచ గ్రామ పంచాయతీల ప్రజలతో పాటు కురవి, మహబూబాబాద్, డోర్నకల్ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి వర్షా కాలంలో మూడు నాలుగు నెలల పాటు రాకపోకలు సాగించ లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో పార్టీలు హైలెవల్ వంతెన నిర్మాణం పై తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని, హైలెవల్ వంతెన నిర్మాణానికి అవసరమైన పూర్తి స్థాయిలో సర్వేలు జరిపి నిధులు విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆ వినతి పత్రం లో ఆమె కోరారు.

## శ్రీనివాస రామాంజనేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### రవీంద్ర కాన్వెంట్ ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్‌కు గురు బ్రహ్మ అవార్డు

### అవార్డు అందజేసిన డాక్టర్ జయప్రకాష్ నారాయణన్



**అశ్వాపురం సెప్టెంబర్ 4 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలో మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను ఏకలవ్య, నవోదయ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలల ప్రవేశాలకు తోడ్పాటునందించిన అశ్వాపురం మండల కేంద్రంలోని లిరవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ సేవల ను గుర్తించిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయి 2025 సంవత్సర ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుబ్రహ్మ అవార్డుకు ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో జరిగిన ప్రధానోత్సవ కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపకులు, విద్యావేత్త జయప్రకాష్ నారాయణన్ చేతుల మీదుగా గురుబ్రహ్మ అవార్డును దొడ్డ రమేష్ కు అందజేశారు. గురుబ్రహ్మ అవార్డును అందుకున్న దొడ్డ రమేష్ ను, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్నేహితులు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## జోగ్గూడెంలో ఆంబోతుకు అంత్యక్రియలు



**కామేపల్లి,నవభూమి, సెప్టెంబర్ 4 :** కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో గురువారం ఆంబోతుకు సాంప్రదాయబ ద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆంబోతు అనారోగ్య కారణాలతో మృతి చెందటంతో గ్రామస్థ లు సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు పూర్తి చేశారు.తొలుత అందరూ కలిసి పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజనులు, మహిళలు, రైతులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పంచాయితీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారని అధికారుల పనితీరు..

# ఇబ్బంది పడుతున్న పేద ప్రజలు

**బూర్గంపాడు సెప్టెంబర్ 4 నవభూమి:** బూర్గంపాడు మండలంలోని కొంతమంది అధికారుల పనితీరును చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వ్యవస్థలో కొంతమంది అధికారుల పనితీరు రెవిన్యూ వ్యవస్థ, పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు, పోలీసు వ్యవస్థ విద్యుత్ వ్యవస్థ, అగ్రికల్చర్ వ్యవస్థ, మీడియా వ్యవస్థ ఏ వ్యవస్థలో ఉన్న చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి వరకు చూస్తే వారు చేసే పనిని బట్టే గౌరవం మర్యాద మంచి పేరు వస్తుంది. గవర్నమెంట్ వ్యవస్థలో పనిచేసే వారు జీతం తీసుకుని అవినీతికి అలవాటు పడి న్యాయం వైపు కాకుండా డబ్బువైపు మొగ్గు చూపుతూ అన్యాయాన్ని న్యాయంగా మారుస్తూ అనేకులకు ఇబ్బందికరంగా వుంటున్న వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఈ మధ్యకాలంలో రెవెన్యూ వ్యవస్థలో అవినీతి మరియు అర్హత లేని వారికి ప్రభుత్వ భూములను డబ్బుతో పట్టా పాస్ బుక్ లను చేయించుకున్నారు. చేసేది అన్యాయమే అయినా పైపెచ్చు పైనే ఉండేవారు అనేకులు ఉన్నారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న వారు అధికారులు మరియు నాయకులు తమ స్వార్థానికి లేదా ఇతరుల ప్రయోజనాలకు హానికలిగించే విధంగా ప్రవర్తించడం. పాపం పేదవాడు పరిస్థితి ఏంటి డబ్బు రాజకీయం పలుకుబడి ఉన్నవారికైనా ఏ పనైనా జరిగేది ప్రభుత్వాలు మారిన అధికారులు పనితీరులు మారటం లేదు అవినీతి తిమంగళాలను పట్టుకునే కొద్ది ఇంకా పెట్టిరేగిపోతున్నారు. అవినీతి తిమింగలాలు దొరికిన తర్వాత కొంతకాలం లేదా సంవత్సరాలు సస్పెండ్ చేస్తారు తర్వాత మళ్లీ విధుల్లోనికి వారిని తీసుకుంటారు ఇది అలవాటుగా మారి ఈ మధ్యకాలంలో లక్షల్లో జీతం తీసుకుంటూ పైసలు లేకుండా ఫైల్ కదిలేది లేని రీతిగా అవినీతి దారులు వారి పద్ధతిని మార్చుకోలేకపోతున్నారు. ప్రస్తుత కాలంలో ఎక్కడ చూసినా ఎక్కువ అవినీతి రెవెన్యూ వ్యవస్థలో అధికారులు పట్టుబడుతున్నారు ప్రతి అధికారి ఏ వ్యవస్థలో ఉన్న నీతి నిజాయితీగా పని చేయాలి అది వారి బాధ్యత. బాధ్యతగా పనిచేయని అధికారులను వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలి అనగా ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించి పద్ధతి తీసుకొచ్చినప్పుడే అవినీతిని నిర్మూలనం చేయవచ్చు. కొంతమంది అవినీతి అధికారులను బట్టి నిజాయితీగా పనిచేసే వారి కి చెడ్డ పేరు ఆ వ్యవస్థకి వస్తుంది. ఇదే పద్ధతి మీడియా వ్యవస్థలో కూడా లేకపోలేదు. ప్రతి అధికారి వారి బాధ్యతలను సక్రమంగా నెరవేరిస్తే అప్పుడే ప్రభుత్వంపై నమ్మకం ఉంటుంది వ్యవస్థ ఏదైనా సరే చేసే పనితీరు సక్రమంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు నాయకులు ఎందుకోసం ఎవరికోసం ప్రజలు కోసమే కదా? ప్రజలు కష్టపడి చమటోర్చి పనిచేసి సంపాదించిన ధనాన్ని ప్రభుత్వానికి పన్నులు రూపంలో కడితే వారి కట్టిన పన్నుల ద్వారా అధికారులు జీతాలు తీసుకునేది. అధికారి అయిన నాయకులు అయిన నీతి నిజాయితీలతో పనిచేసే వారిగా ఉన్నప్పుడే వ్యవస్థలో మార్పు వచ్చేది. కొంతమంది అధికారులు అవినీతిలకు పాల్పడితే మరికొందరు బుద్ధి సక్రమంగా ఉండదు వక్ర బుద్ధి కలిగి అనగా ఆడవారిని గౌరవించని రీతిగా ప్రవర్తిస్తూ ఉంటారు. మనము ఏ పని చేసినా చేసే పనిని బట్టి గౌరవం మర్యాద మంచి పేరు వస్తుంది కొంతమంది అధికారులు పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చేసేది చిన్న పనైనా కలెక్టర్ లాగా చలామణి అవుతూ వారి కింద పనిచేసే వారిని చులకనగా చూస్తూ ఇబ్బందికరంగా చేస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని అంటారు చట్టం నాయకులు చేతిలోకి పోకుండా ఉంటే కొంతమంది ఆగడాలు చలామణి కావు. అధికారులు నాయకుల అండతో ఇష్టానుసారంగా చేస్తున్నవారు అనేకులు ఉన్నారు చట్టం నాయకుల చేతిలో పోకుండా ఉంటే వారి ఆగడాలు చలామణి కావు. ప్రతి మనిషి ఈ లోకాన్ని ఎప్పుడో ఒకప్పుడు విడిచి పెట్టవలసిందే చేసే పనిని బట్టి ఇతరులకు



సహకారంగా ఉంటే బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తే మంచి పేరు సంపాదించుకోవచ్చు. కార్యకర్త లేకుండా నాయకుడు లేడు ఆఫీస్ లో అటెండర్ లేకుండా మేనేజర్ లేడు సామాన్య ప్రజలు లేకుండా ప్రభుత్వాలు అధికారులు లేరు. ఈనాడు అనేకులు చిన్న స్థాయి ఉద్యోగులను చిన్నచూపు చూపే అధికారులు అనేకమంది ఉన్నారు ప్రభుత్వ ఆఫీసులోకి పేదవాడిపోతే మర్యాద ఉండదు. అదే ఆఫీసులోకి నాయకుడు డబ్బున్నోడు పోతే కూర్చోబెట్టి పనిచేసి పంపిస్తారు ఇదెక్కడి న్యాయం పోలీస్ స్టేషన్లోనూ కూడా ఇదే పద్ధతి ఇది న్యాయమా ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా అందరిని సమానంగా చూడాలి. వారికి పని చేయించి పంపించాలి. అది వారి భాద్యత అప్పుడే ప్రభుత్వం మీద నమ్మకం ఉంటుంది. ఒక పేదవాడు ఒక్కడే లేదా సామాన్య మానవుడు ఏ గవర్నమెంట్ ఆఫీస్‌కి వెళ్లి పని చేయించుకోగలుగుతున్నాడు? ఏ వ్యవస్థలో ఉంది ఇది. ఇకనుండి అయినా మారుదాం పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి మన బాధ్యతను మర్చిపోకుండా న్యాయమైన రీతిలో పనిచేసేవారుగా ఉందాం అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనేది క్రియా రూపంలో చూపించగలిగితే అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది.. నిజంగా అందరూ బాగుంటారు. ఆ భగవంతుడు మెచ్చుకుంటాడు. ఇది కొంతమంది ని ఉద్దేశించి ప్రజలు అభిప్రాయ పడుతున్నారు వారి నుండి మార్పు కోరుకుంటున్నారు.

# ఘనంగా కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత

# నిర్మల కుమారి పుట్టినరోజు వేడుకలు

**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 4 :** జమలాపురం గ్రామానికి చెందిన ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి తుళ్లూరి నిర్మల కుమారి పుట్టినరోజు వేడుకలను జమలా పురంలోనిఎన్టీఆర్ సర్కిల్ వద్దగురువారం వాసిరెడ్డి శివకుమారి ఆధ్వర్యంలో గ్రామస్తులు కేక్ కట్ చేసే స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. నిర్మలమైన మనసున్న తొల్లూరి కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు జమలాపురం గ్రామం లో ఏ శుభకార్యంజరిగిన ముందుంటారు. గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శ్రీవారి సన్నిధి లో శ్రీ వకులమాత స్టేడియం, ఎస్టీకాలనీలో శ్రీ సంతు సేవాలాల్ మందిరం, ఎస్సీ కాలనీ లో చర్చి నిర్మాణాలు వీరి ఆధ్వర్యంలో జరిగాయి.నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల అవసరాలను గుర్తించి వాటినిపూర్తి చేస్తూజాలి, దయా, కరుణ, ప్రేమ, వాత్సల్యం చేదరని చిరునవ్వే ఆభరణంగా గ్రామంపై అపారమైన అభిమానం. తండ్రి,



భర్తఅడుగు జాడల్లో సేవతత్వం జమలాపురం గ్రామ సంక్షేమమే ధ్యేయంగా గ్రామం కోసంఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ గ్రామస్తుల ఆప్యాయతలు, అభిమానం, అనురాగాలు సంపాదించిన నిర్మలకుమారికి గ్రామస్తులు ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నిర్మల కుమారి పుట్టినరోజు సందర్భంగా గ్రామ మంతా పండుగ వాతావరణంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద, ఎస్టి కాలనీలో, ఎస్సీ కాలనీలో పుట్టినరోజు వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.

# సింగరేణి నూతన బొగ్గు ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్ష



**కొత్తగూడెం సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:**-కొత్తగూడెం, మణుగూరు ఇల్లందు ఏరియాలలో సింగరేణి బొగ్గు ప్రాజెక్టుల భూసేకరణ కు సంబంధించి గురువారం ప్రధాన కార్యాలయంలో సింగరేణి డైరక్టర్ (పా)గౌతమ్ పొట్రు,కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సంబంధిత రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో కొత్తగూడెం రీజియన్ జనరల్ మేనేజర్లతో సమీక్షను నిర్వహించారు. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, ఏరియాలలోని బొగ్గు ప్రాజెక్టుల నిర్వహణకు ప్రతిపాదిత బొగ్గు ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభించడానికి కావలసిన భూసేకరణలో ఉన్న అటవీ అటవీయేతర భూముల భూసేకరణ కు ఉన్న అడ్డంకులపై చర్చించి, భూసేకరణ సజావుగా సాగేందుకు సింగరేణి చేపట్టవలసిన చర్యలు పై సమీక్ష నిర్వహించారు.భూసేకరణకు త్వరితగతిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో డైరక్టర్(పిపి) కే.వెంకటేశ్వర్లు,డిఎఫ్ఓ కిస్టా గౌడ్, ఆర్డిఓ మధు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) సుమ, మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్, కొత్తగూడెం ఏరియా జిఎం షాలెమ్ రాజు, ఇల్లందు ఏరియా వీసం కృష్ణయ్య, డిజిఎం(ఎస్టేట్స్) టి.హీర్యా, కొత్తగూడెం రీజియన్ ఎస్టేట్స్ అధికారులు పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**ఎరుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 4 :** మండలకేంద్రం ఎర్రుపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఎరుపాలెం మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహించారు.విద్యార్థులకువ్రాతపరీక్షలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.వాసవి క్లబ్ నేషనల్ వ్యవస్థాపకులు శ్రీ చంద్రసేన గుప్త జయంతిఉత్సవాల సందర్భంగాగురుకుల పాఠశాల లెక్చరర్ టిధనలక్ష్మివిద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించిఅవగాహన కల్పించారు.విద్యార్థులు వారి భవిష్యత్తుని ఎలా తీర్చిదిద్దుకోవాలోవివరించారు.అనంతరం ధనలక్ష్మిని వాసవి క్లబ్ ఎర్రుపాలెం శాఖ సభ్యులు శాలువ కప్పి సన్మానించి స్వీట్స్ అందజేశారు.విద్యార్థులకుబహుమతులు అందించారు.పాఠశాల హెచ్ఎం రాజు, ఉపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు తదితర ఉపాధ్యాయులకు వాసవి క్లబ్ సభ్యులు ముందుగాగురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ మండల రథసారథులుధూపకుంట్లవెంకట అప్పారావు,కేతేపల్లినరసింహారావు,కొప్పు పరమేశ్వరరావు,దూపుకుంట్ల పుల్లారావు, కేతేపల్లి పద్మ తదితరులు హాజరయ్యారు.

# ఫిలింనగర్‌లో వినాయక మండప సందర్శించిన బండి రమేష్ దంపతులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4 :** టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం రాత్రి కుటుంబ సమేతంగా ఫిలింనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు వచ్చిన రమేష్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో సన్మానించి ఘనంగా ఆతిథ్యమిచ్చారు.

# సంయుక్త కిషన్ మోర్చా ఆధ్వర్యంలో పత్తి దిగుమతి సుంకాల జీవో కాపీల దగ్నం

- పత్తికి ఎంఎస్పి క్వింటాకు రూ.10,075 ప్రకటించాలి
- ముడి పత్తిపై దిగుమతి సుంకం రద్దు చేయొద్దు



**ములకలపల్లి సెప్టెంబర్ 4 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో ముడిపత్తి పై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కెఎం ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ.పత్తికి ఎంఎస్పి సి2ప్లస్50 శాతంతో క్వింటాకు రూ.10,075 చొప్పున ప్రకటించాలని, ఆత్మహత్య చేసుకున్న బాధిత రైతు కుటుంబానికి రూ.25 లక్షలు చొప్పున పరిహారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్ ఎఫ్‌టిఎ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేయాలని ఎస్ కే యం ఇచ్చిన పిలుపుమేరకు జీవో కాపీలను దగ్నంచేయటం జరిగిందన్నారు. పత్తి పండించే గ్రామాల్లో బహిరంగ సభలు నిర్వహించి, సి2ప్లస్50 శాతం ఎంఎస్పికి తీర్మానాలను గ్రామసభల్లో ఆమోదించాలని సూచించారు. మండల కేంద్రాల్లో, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు.పార్లమెంట్ సభ్యుల కార్యాలయాలను. నివాసాల ముట్టడికి పిలుపునిచ్చారు. 1991 నుంచి వ్యవసాయాన్ని ప్రభావితం చేసే నవ ఉదారవాద సంస్కరణలు అమలు చేసిన తరువాత అప్పుల కారణంగా రైతుల ఆత్మహత్యలు సర్వసాధారణంగా మారాయని అన్నారు. ప్రభుత్వ డేటా ప్రకారం ఇప్పటి వరకు 4.5 లక్షలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వం అటువంటి డేటాను నిర్వహించే బాధ్యత నుండి విరమించుకుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని,కానీ గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని పేర్కొన్నారు. అయితే రూ.16.11 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాన్ని మాత్రం రద్దు చేశారని అన్నారు. 2025 మార్చి, ఏప్రిల్ రెండు నెలల్లోనే మహారాష్ట్రలో 479 రైతు ఆత్మహత్యలు నమోదయ్యాయని మంత్రి మకరంద్ జాదవ్ 2025 జులై 4న రాష్ట్ర శాసనసభకు తెలియజేశారని గుర్తు చేశారు. 2025 మార్చిలో మరాత్వాడ, విదర్భ ప్రాంతాల్లో 250 ఆత్మహత్యలు జరిగాయని మంత్రి తెలిపారన్నారు. 2025 ఏప్రిల్‌లో రాష్ట్రంలో 229 రైతు ఆత్మహత్యలు నమో దయ్యాయని అన్నారు.2014 నుండి నష్ట పరిహారాన్ని వెంటనే రూ.25 లక్షలకు పెంచాలని ఎస్‌కెఎం.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తోందన్నారు. సెప్టెంబర్ 10 వ తేదీన కొత్తగూడెం లో జరిగే జిల్లా సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, రైతు సంఘం నాయకులు ఉకంటి రవికుమార్, నకిరేకంటి నాగేశ్వరరావు యర్రా గొర్ల రామారావు మండల నాయకులు నిమ్మల మధు,శనూప సరోజిని, కుంజ రమూర్తి, తేజావత్ జగ్గు మరియు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తీరాన నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** భద్రాచల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు వినాయక భక్తమండలి నిర్వాహకులు అధికారులకు సహకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నాడు భద్రాచలంలోని గోదావరి ఘాట్ దగ్గర ఏర్పాటుచేసిన నిమజ్జనం ప్రదేశాలను సబ్ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్టతో కలిసి గోదావరిలో వినాయక ప్రతిమలను ఏ విధంగా నిమజ్జనం జరుగుతున్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేసి 24 గంటలు సిబ్బంది నిమజ్జనం చేసే భక్తులకు అందుబాటులో ఉండాలని, నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని అన్నారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని ఆయన హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం అధికారుల సూచనల మేరకు చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ వెంకటేశం, మత్స్యశాఖ ఇంతియాజ్, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గొర్రెలు, మేకల దొంగల అరెస్టు




**కారేపల్లి, నవభూమి , సెప్టెంబర్04:** కారేపల్లి మండలంలో గొర్రెలు, మేకలు, కోళ్ళ ను దొంగిలిస్తున్న వ్యక్తులను కారేపల్లి పోలీసులు గురువారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి కారేపల్లిలో సీఐ తిరుపతిరెడ్డి కేసు వివరాలను విలేకరులకు వివరించారు. కారేపల్లి ఎస్సై బైరు గోపి ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఉదయం ఉసిరికాయలపల్లి సింగరేణి ఓసి మూలమలుపు వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇల్లందు ఓసి గుట్ట నుండి అనుమానస్పదంగా ఒక ఆటో, రెండు బైకులు రావడంతో వాటిని ఆపి తనిఖీ చేయగా ఆటోలో ఒక గొర్రెపోతు ఉన్నది. అనుమానంతో వారిని విచారించగా దూడిమెట్ల శివయ్య, ఎల్లబోయిన సురేష్, ఎల్లవుల గోపి, జంగిడి ప్రకాష్ నలుగురు కలిసి గత కొద్ది రోజుల నుండి ఉసిరికాయలపల్లి, సీతారాంపురం, శాంతినగర్ గ్రామాలలో చుట్టుపక్కల ప్రాంతాలలో మేక పోతులు గొర్రెలు మరియు గొర్రె పోతులు కోళ్ల లను దొంగతనాలు చేసి వాటిని ఇల్లందు మరియు టేకులపల్లి ఏరియా లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మకం చేస్తున్నట్లు తెలిపారు. గొర్రెపోతును అమ్ముకుందామని తీసుకెళు న్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 4 కేసులకు సంబందించిన ప్రాపర్టీ తో పాటు ఆటో, రెండు మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసినట్టు తెలిపారు. స్వాదీనపర్చుకున్నట్లు సీఐ తిరుపతిరెడ్డి తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం జ్యుడీషియ కస్టడీ కి తరలించినట్లు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

### ఘనంగా అన్నదానాలు

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 4 :** మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు, ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వీధి వీధికి విగ్రహాలను పెట్టి గత తొమ్మిది రోజులుగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎవరికి తోచిన విధంగా వారు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాలు చేశారు. కొన్ని గ్రామాల్లో 9వ రోజైన గురువారం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఊరేగించి నిమజ్జన కార్యక్రమానికి సిద్ధమయ్యారు. మహిళలు, చిన్నారులు కోలాట నృత్యాల మధ్య మేళతాళాలతో స్వామివారి ఊరేగింపు చేస్తూ యువకులు రంగులు చల్లుకుని డీజే బాక్స సౌండ్ లతో డాన్సులు చేస్తూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువులు, సాగర కాలువలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.





## అడవి కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఎఫ్‌బిఓ విజయలక్ష్మి

- పాపకొల్లు బీట్‌లో గొత్తికోయల పోడు సాగును అడ్డుకున్నందుకు
- ఎఫ్‌బిఓ విజయలక్ష్మిపై విచక్షణా రహితంగా దాడి
- చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీ అధికారులు
- దాడులకు పాల్పడుతూ రెచ్చిపోతున్న అక్రమార్కులు
- సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న దాడి దృశ్యాలు



**జూలురుపాడు, సెప్టెంబర్ 04 (నవభూమి ప్రతినిధి)-** కర్తవ్య నిర్వహణలో గొత్తి కోయల చేతిలో ప్రాణాలు కోల్పోయిన చంద్రుగొండ అటవీ క్షేత్రాధికారి చలమల శ్రీనివాసరావు ఘటన మరువకముందే అదే రీతిలో జూలురుపాడు అటవీ క్షేత్రం పాపకొల్లు సెక్షన్ పరిధిలోని గత నెల 29 వ తేదీన సంఘటన జరిగింది. అటవీ శాఖ భూమిలో చెట్లను నరికి వేసి అక్రమంగా చేస్తున్న పోడు వ్యవసాయాన్ని అడ్డుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయలక్ష్మీపై గుత్తి కోయ తెగకు చెందిన మహిళ దాడి చేసి గాయపరిచిన ఘటన ఆలస్యం గా వెలుగు చూడడంతో సంచలనంగా మారి దాడి దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం కావడంతో అధికారులు అటవీ, పోలీస్ శాఖాధికారులు గురువారం క్షేత్ర స్థాయి విచారణ చేపట్టారు. వివరాలలోకి వెళితే పాపకొల్లు సెక్షన్, బీట్ బి, కంపార్టమెంట్ 31లోని రాసగాని గుట్ట అటవీ ప్రాంతంలో గుత్తి కోయ తెగకు చెందిన వ్యక్తులు చెట్లను తొలగించి 0.25 హెక్టార్లల్లో పత్తి పంటను సాగు చేసి పోడు వ్యవసాయం చేస్తున్నారు. పోడు వ్యవసాయం చేస్తున్న ప్రదేశం ఫారెస్ట్ కవర్ చేంజ్ (ఎఫ్ సి సి) పాయింట్.(ఎఫ్ సి సి పాయింట్ అనగా అటవీ ప్రాంతం ఆక్రమణ కు గురియైన ఫైర్ యాక్సిడెంట్స్ జరిగినా శాటిలైట్ ద్వారా హైదరాబాద్ నుంచి క్షేత్ర స్థాయి అధికారులకు సమాచారం ఇస్తారు.) ఆ ప్రాంతంలో మొక్కలు నాటడానికి ఫారెస్ట్ బీట్ అధికారి విజయలక్ష్మి రెండు నెలల క్రితమే మొక్కలు తరలించారు. అధిక వర్షాలతో పాటు సరియైన పరిస్థితులు అనుకూలించక వెంటనే మొక్కలు నాటలేక పోయారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆగస్టు 29న సాగు చేసిన పత్తిని తొలగించి మొక్కలు నాటేందుకు ప్రయత్నించింది. ఆమెను కొందరు అడ్డుకున్నారు. కొత్తగా పోడు వ్యవసాయం చేయటం నేరమని,చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. వారు వెళ్ళిపోయారు. మొక్కలు నాటేందుకు అడ్డుగా ఉన్న పత్తి మొక్కలను తొలగిస్తున్న సమయంలో మరి కొందరిని వెంటేసుకుని వచ్చి మహిళ బీట్ ఆఫీసర్‌ను గుత్తి కోయ మహిళ మడవి ఇడిమా అడ్డుకుంది. ఇద్దరి మధ్య వాగ్వా దం చోటు చేసుకుని ఘర్షణకు దారి తీసింది. మహిళ బీట్ ఆఫీసర్, పోడు సాగు చేస్తున్న మహిళ ఇరువురు ఘర్షణకు దిగి పెనుగులాడుతూ కింద పడిపోయిన దృశ్యాలకు సంబంధించిన వీడియోలు ఆలస్యంగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇరువురు మహిళలు ఘర్షణకు దిగి పెనుగులాడుతున్నా సమీపంలో ఉన్న వ్యక్తులు గొడవను నిలువరించేందుకు ప్రయత్నం చేయకపోవటం బాధాకరం. అడవిని రక్షించేందుకు విధుల్లో భాగంగా ఒంటరిగా వెళ్లిన మహిళ బీట్ ఆఫీసర్ పై దాడి పాల్పడుతుండటంతో ఫారెస్ట్ అధికారుల కు రక్షణ కరువైందనటానికి ఈ ఘటన సాదృశ్యం గా నిలుస్తుంది. పత్తి పంటను సాగు చేసిన ప్రదేశంలో కొంత మంది వ్యక్తులు గొత్తి కోయలకు మద్దతుగా మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని కారణంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పోడు సాగు చేస్తున్నారన్నారు. గుత్తికోయలు దేశంలో ఎక్కడైనా జీవించే హక్కు ఉందని అటవీ అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వం పోడు సాగు భూములకు సర్వే చేసిన సమయంలో ఇప్పుడు పత్తి సాగు చేస్తున్న పోడు భూమి సాగులో లేదని బీట్ ఆఫీసర్ స్పష్టం చేశారు. ఎట్టకేలకు వారి దాడి నుంచి తప్పించు కున్న ఎఫ్ బి ఓ విజయలక్ష్మి స్థానిక ఎఫ్ ఆర్ ఓ ప్రసాదరావుకు జరిగిన విషయం తెలిపారు. ఆయన సూచన మేరకు అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

**చర్యలు తీసుకోవటంలో అధికారుల జాప్యం**

ఘటన జరిగి వారం రోజులు కావస్తున్నా అటవీ శాఖ పరంగా చర్యలు తీసుకోవటంలో తీవ్ర జాప్యం జరిగింది. గురువారం పత్రికలలో వార్త ప్రచురణ అయ్యేంత వరకు దానిపై కనీస సమాచారం లేదు. కారణాలు తెలియాల్సి వుంది. ఘటన జరిగిన రెండవ రోజు డివిజనల్ ఫారెస్ట్ అధికారి సమీక్ష నిమిత్తం స్థానిక ఎఫ్‌ఆర్‌ఓ కార్యాలయానికి వచ్చారు. బాధితురాలు ఆయనకు పిర్యాదు చేసేవరకు స్థానిక అధికారి ఉన్నత అధికారులకు వివరించలేదని సమాచారం. ఈ ఉదాసీనత వల్లనే అక్రమార్కులు రెచ్చిపోతున్నరనే విమర్శలు ఉన్నాయి. గతంలో ఇటువంటి ఘటనలు కొన్ని జరిగినట్లు తెలుస్తోంది. రాజారావు పేట ఫారెస్ట్ బీట్‌లో ప్లాంటేషన్ మొక్కలు తొలగించి పత్తి సాగు చేస్తున్న వ్యక్తులను ఎఫ్‌బిఓ అడ్డుకోవ టంతో విచారణ నిమిత్తం ఎఫ్‌డిఓ వెళ్ళిన సందర్భంలో రాళ్ల దాడి జరిగింది. సాక్షాత్తు డివిజన్ అధికారి పైనే ఇలా జరిగింది. మరో ఘటనలో అటవీ జంతు వులను చంపి కాల్చుతున్నరనే సమాచారంతో వేటగాళ్లను ఎఫ్‌బిఓ ప్రశ్నించినందుకు కత్తి చూపి బెదిరించిన ఘటన జరిగింది. వినోబానగర్ బీట్ లో అటవీ ప్లాంటేషన్ మొక్కలు తొలగించి ఆక్రమించిన ఘటనలో ప్రశ్నించిన మహిళా బీట్ అధికారిని దూషించి బెదిరించిన ఘటన జరిగింది. రసాగాని గుట్టపైన ఏళ్ళ నాటి భారీ వృక్షాలను మిషన్లు ఉపయోగించి నేల కూల్చిన ప్రాంతాన్ని అటవీశాఖ సిబ్బంది సందర్శించి నరికిన నార వేప మొట్ల దుంగలకు నెంబర్లు వేసి అధికారులకు రిపోర్ట్ చేయడం తప్ప ముందస్తుగా అటవీ సంపదను రక్షించేందుక ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పాపకొల్లు బీట్ బీ పరిధిలోని విలువైన అటవీ సంపద నార వేప భారీ వృక్షాలను కొందరు కలప అక్రమ రవాణా దారులు నరికి తరలించేందుకు ప్రయత్నించారు. ఆ బీట్‌లో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మికి సమాచారం తెలిసి నార వేపను స్వాధీనం చేసు కుని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు. మరో ఘటనలో కొందరు అక్రమ కలప రవాణా వ్యక్తులు ధ్వజస్తంభం పేరుతో భారీ వృక్షాలను ముక్కలుగా నరికి ట్రాక్టర్ల ద్వారా తరలించేందుకు ప్రయత్నించారు. అక్రమాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఫారెస్ట్ సిబ్బంది పై దాడికి యత్నిం చారు. ఇన్ని సంఘటనలు జరిగినా అటవీ ఉన్నత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించటంతో అటవీ సంపదను కాపాడేందుకు నిత్యం అడవిలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్‌బిఓలకు దినదిన గండంగా మారింది. ఇటీవల పోడు సాగుదారులు అటవీ జంతువుల వేటగాళ్ల నుంచి బీట్ ఆఫీసర్లకు బెదిరింపులు నిత్య కృత్యంగా మారాయి. ఎఫ్‌బిఓ విజయలక్ష్మిపై దాడి ఘటనతో ప్రాణాలు అరచేతిలో పట్టుకొని విధులు నిర్వహిస్తున్నట్లు ఎఫ్ బిఓలు వాపోతున్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి ప్లాంటేష న్‌లు, అడవుల సంరక్షణ చేయాలంటే ఫారెస్ట్ బీట్ అధికారులు ఆత్మస్థైర్యం కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. పోడుదారుల నుంచి ఎదురవుతున్న దాడులు గురించి ఉన్నత అధికారులకు తెలిసినా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అటవీని ఆక్రమించుకునే వ్యక్తులు జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో అక్రమార్కులు ఎదేచ్ఛగా చెట్లను నరికినా,అడవి జంతువులను వేటగాళ్లు వేటాడిన అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నా రు తప్ప అక్రమాలను నిరోధించేందుకు ముంద స్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఎఫ్‌బిఓ విజయలక్ష్మి పై దాడి ఘటనతో వాస్తవ పరిస్థితులను తేటతెల్లం చేస్తున్నాయి. జిల్లా స్థాయి అటవీ శాఖ అధికారులు అటవీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను నిరోధించేందుకు దృష్టి సారించకపోవటంతో అక్రమార్కులు రెచ్చిపోయి కలప అక్రమ రవాణ దారులు ఫారెస్ట్ అధికారులకు సవాల్ విసురుతున్నారనే భావన మండల ప్రజల్లో వ్యక్తమౌతుంది. ఇకనైనా పరిస్థితులను సమీక్షించి స్థానిక అటవీ క్షేత్ర కార్యాలయ సిబ్బందిని ప్రక్షాళన చేసి అక్రమార్కుల చేతి నుంచి అడవిని, అటవీ సిబ్బంది ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.





## రామాలయం ఈవోని మర్యాదపూర్వకంగా కలిసిన

### టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు



**భద్రాచలం ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** నేడు టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కార్యనిర్వహ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలంలో రాముడి వారి సన్నిధిలో అధికార బాధ్యతలు నిర్వహించడం పూర్వజన్మ సుకృతం అని, ఆ అధికారానికి దామోదర్. వన్నె తీసుకొస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలుపుతూ టిఎన్జీవోస్ ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫే డిపార్ట్మెంట్ జిల్లా సెక్రెటరీ పసుమర్తి అపర్ణ, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఉద్యోగుల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం లాంటి పుణ్యక్షేత్రంలో ప్రభుత్వ ఉద్యోగులు వారి విధులు నిర్వహించటం నిజంగా సాక్షాత్తు ఆ రాములు వారికి సేవ చేసినట్టుగా భావించవచ్చని ఇది వారి సుకృతం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగ నాయకులు సాధిక్ పాషా, పడిగ నరసింహారావు, కృష్ణ అంజి బాబు వెంకటేశ్వర్లు నందు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా టెంపుల్‌ని దర్శించిన రామాలయం ఈవో దామోదర్



**భద్రాచలం ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** జూనియర్ కాలేజీ సెంటర్లోని శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరాన్ని గురువారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నూతన కార్య నిర్వహణ అధికారి కే. దామోదర్ రావు సందర్శించారు. ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12 గంటల హారతిలో ఈవో చేత హారతి పట్టించారు. గోత్రనామాలతో అర్చకులు వారి పేరున అష్టోత్తర నా మార్చన జరిపారు. ఆశీర్వచనం చేశారు. ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ఈవోను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు కురిచేటి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ టు కొమ్మనాపల్లి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో యుగంధర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా బాలానగర్ డివిజన్ (120) కళ్యాణ్ నగర్‌లో శివ పార్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, జనార్ధన్, నరేందర్, స్వాతి, మమత, త్రిలోచన్, ప్రమోద్, వికాస్, కుముద్, పవన్, మురళి, రాఖీ, సింహాద్రి, స్వదీప్ మోహన్ నాయుడు, శ్రీను, సాయి, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# ఈఎంసీలో ఉపాధి పనులు కల్పించాలి

### ■ వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 4:** నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో వ్యకాస మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు కారుమంచి గురవయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ...రూరల్ మండలం నుంచి 12 గ్రామాలను విభజించి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయటంతో ఆ 12 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు లేక పేదప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ 12 గ్రామాల పరిధిలోని పేదలకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిందని ప్రభుత్వంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఎకరానికి 15వేల రూపాయల రైతుబంధు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ లాంటి అనేక హామీలు ఇచ్చి ప్రజలను భ్రమల్లో ఉంచి




గద్దెనెక్కారని విమర్శించారు. సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..ఈఎంసీ పరిధిలోని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరిపించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన మున్సిపాలిటీ ఎదుట వ్యకాస ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు 12 గ్రామాల పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. ఈ సమావేశంలో సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పొన్నెకంటి సంగయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,వ్యకాస మండల నాయకులు పొన్నం భాస్కరరావు, మొగిలిశెట్టి చంద్రమ్మ, పగిడిపల్లి ఉపేందర్, కొట్టే రామయ్య, మునిగంటి యాదగిరి, అవిరేణి గురవయ్య, గుంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆది కర్మయోగి అభియాన్

### ■ పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం ఆగస్టు 4 నవభూమి ప్రతినిధి:** గిరిజన ప్రజలు నిరాశ చెందకుండా తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. గురువారం సాయంత్రం ఐటీడీఏ సమావేశం మందిరంలో మండల్ లెవెల్ బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతంగా నిర్వహించడానికి అందించిన మూడు రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణలో జిల్లా లేవల్ కమిటీ శిక్షకులు అందించిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా అర్థం చేసుకున్నట్లు నాకు అవగతమైందని, ఇదే స్ఫూర్తితో ముందుగా గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు గ్రామములో గ్రామ సభ ఏర్పాటుచేసి పథకాలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రత్యేకంగా ఒక బోర్డుపై వ్రాయించి, ప్రజలకు ముందుగా వారికి అర్థమయ్యే రీతిలో బోధన, ప్రజలు ఆలోచించేలా ప్రోత్సహించాలని అన్నారు. గిరిజన ప్రజలకు వారి తాత ముత్తాతల నాటి పద్ధతులు ఎలా ఉన్నాయో అవి పూర్తిస్థాయిలో వారికి తెలియజేసి, ఇప్పుడు ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించి వారు తీసుకునేలా చూడాలని అన్నారు. ఈ గ్రామంలో ఒక్కొక్క శాఖకు ఎన్జీవో సాథిలను నియమించినందున వారి ద్వారా గిరిజన ప్రజలకు అర్థమయ్యేలా వారి భాషలోనే తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల ఇలవేల్పులతో పాటు ప్రకృతి పరంగా చెట్లు నాటించేలా చూడాలని, మునగ చెట్లు, ఇప్పపువ్వు చెట్లు, ఇతర పాల సహాయాలకు సంబంధించిన చెట్లను నాటించడంతోపాటు వాటి లాభాల గురించి పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల గురించి గ్రామస్తులు చర్చించుకొని పథకాలు లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో అనేక రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, ఆ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరికి చేరేలా చూడాలని, గ్రామాలలో ఉత్సాహవంతులైన యూత్ మరియు పెద్దలకు క్లుప్తంగా తెలియజేస్తే గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాల గురించే చర్చించుకొని లబ్ధి పొందుతారని, మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ముందుకు పోయేలా చూడాలని అన్నారు. అనంతరం మూడు రోజుల శిక్షణ తీసుకున్న బ్లాక్ లెవెల్ మండల్ లెవెల్ కమిటీలకు ప్రతిజ్ఞ చేయించారు.

ఆది కర్మయోగి అయిన నేను భద్రాద్రి రామయ్య సాక్షిగా ఆదివాసుల అభ్యున్నతి కోసం నిస్వార్థంగా అంకితభావంతో నిరంతరం పాటు పడతానని మనస్ఫూర్తిగా సేవా దృక్పథంతో ఎన్ని అడ్డంకులు వచ్చినా నిరాశ చెందకుండా లక్ష్యాన్ని సాధించే వరకు కృషి చేస్తానని వారి నమ్మకాలను భావజాలాన్ని గౌరవిస్తూ నా విధులను నిర్వహిస్తానని మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నానని గిరిజన సంపూర్ణ ఉన్నతి నా కర్తవ్యం అని ప్రతిజ్ఞ చేశారు. మూడు రోజుల శిక్షణ పొందిన కమిటీ సభ్యులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, డిఎంటి కమిటీ సభ్యులు మధువరన్, రాంబాబు, సలీం, జగదీష్, ప్రశాంత్, సంతోష్ రూప తదితరులు పాల్గొన్నారు.










# గ్రామకంఠ భూమిని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి: మెగా మట్టి మాఫియాని అడ్డుకున్న గ్రామస్తులు





**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 4:** మండల పరిధిలోని కంద్రిక గ్రామపంచా యితీకి చెందిన గ్రామకంఠం భూమిని ఆక్రమించుకుని విక్రయించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని గ్రామ కంఠాన్ని గ్రామానికే చెందే విధంగా చర్యలు చేపట్టాలని కంద్రికగ్రామస్తులు గురువారం తాసిల్దార్ కు వినతిపత్రంఅందిం

# ఘనంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో టీచర్స్ డే వేడుకలు





**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 4 నవభూమి:** మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్ డే వేడుకలు మండల విద్యాశాఖాధికారి వుండేటి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ పాఠశాలలో గల ఉపాధ్యాయులను శాలువ, మొమెంటో, ప్రశంసా పత్రం లతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆనందకుమార్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయా వృత్తి పవిత్రమైనది, ఆదర్శమైనదని తెలిపారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సమాజాన్ని సన్మానించినట్లు అని పేర్కొన్నారు ఒక్క ఉపాధ్యాయుడుగా మాత్రమే అన్ని వృత్తుల వాళ్ళను తయారు చేయగలదని తెలిపారు. ఈ కార్యక్రమలో అన్ని ఉపాధ్యాయుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సునందరెడ్డి, ప్రమీల రాణి, వెంకటేశ్వర రావు, బాబూరావు, మోతీలాల్, మీరాసాహెబ్, శ్రీనివాసరావు, సుశీల, రాజ్యలక్ష్మి, శాంత కుమారి, శిరీష, కృష్ణ, వరప్రసాద్, రమేష్, శారద విద్యార్థిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

# గణేష్ విగ్రహాల నిమజ్జనకు ట్రాఫిక్ అంక్షలు : సిపి

**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 4:** గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో సెప్టెంబర్-06 న వాహనదారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ , ఆర్ అండ్ బి, వైద్య విధ్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు . విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు ఏడు వందలు గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందని తెలిపారు. సకాలంలో నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించా రు. నిమజ్జనం సమయంలో ఒక్కొక్క వాహనం వేంటా ఇద్దరని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశించారు. అన్నివర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమవంతు సహకారం అందించాలని కోరారు.

శోభయాత్రలో సౌండ్ సిస్టమ్ , డిజెల , లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని తెలిపారు, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వహులు పూర్తి సహకారం అందించారని అదే స్పూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావుతో పాటు సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర కొనసాగించవలసిన మార్గాలు**

మామిళ్లగూడెం ఏరియా గణేష్ విగ్రహాల ఊరేగింపు మయూరిసెంటర్-కిన్నెర- జడ్పీ సెంటర్ - చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మునేరు నిమజనం పాయింట్ కు చేరుకోవాలి.




ఆర్టిఏ కార్యాలయం/బ్యాంక్ కాలనీ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు ఎన్టీఆర్ సర్కిల్ - ఇల్లందు క్రాస్ రోడ్డు- జడ్పీ సెంటర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

రోటరీ నగర్, ఇందిరానగర్ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు మమత ఎక్స్ రోడ్ ( వి ఆర్ కె సిల్క్స్- ఇల్లందు క్రాస్ రోడ్ - జడ్పీ సెంటర్- చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

కస్బాబజార్, కమాన్‌బజార్ ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

గొల్లగూడెం శ్రీ నగర్ కాలనీ, లకారం ట్యాంక్ బండ్ ప్రాంతం నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు ట్యాంక్ బండ్, టాటా మోటార్స్, చెర్వుబజార్, చర్చి కాంపౌండ్, ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

శ్రీరామ్‌హిల్స్, ముస్తఫానగర్ ప్రాంతం నుంచి గణేష్ విగ్రహాల ఊరేగింపు ముస్తఫానగర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

ఖమ్మం వైరా రోడ్డు ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు జడ్పీ సెంటర్ చెర్వుబజార్, చర్చి కాంపౌండ్, ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

సారధినగర్ గాంధీ చౌక్ ప్రాంతం గాంధీ నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు గాంధీచౌక్- నాయుడు సిల్క్స్- పీఎస్ ర్ రోడ్- గుంటిమల్లన్న - ట్రంక్ రోడ్- నయాబజార్ మున్నేరు నిమజ్జనం పాయింట్..

గణేష్ నిమజ్జనం ఆనంతరం వాహనాల తిరుగు ప్రయాణం

**రూట్ నెంబర్ - 1**

మున్నేరు, పంపింగ్ వెల్ రోడ్డు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, హరకర బావి సెంటర్, మూడు బోమ్మల సెంటర్, బోస్ బోమ్మ సెంటర్, చర్చికంపౌండ్

**రూట్ నెంబర్ - 2**

మున్నేరు, పంపింగ్ వెల్ రోడ్డు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, హరకర బావి సెంటర్, మూడు బోమ్మల సెంటర్, బోస్ బోమ్మ సెంటర్, చర్చికంపౌండ్, జడ్పీ, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్ లేదా మమత సర్కిల్ మీదుగా వెళ్ళలి

**రూట్ నెంబర్ - 3**

ప్రకాష్ నగర్ మున్నేరు, సెయింట్ జోసెఫ్ సెంటర్, చర్చి కంపౌండ్

1. ప్రకాశనగర్ బ్రిడ్జి, కాల్వఒడ్డు బ్రిడ్జిల ద్వారా ఇరువైపులా అన్నిరకాల వాహనాల రాకపోకలు గణనాదుల నిమజ్జన కార్యక్రము పూర్తయ్యేవరకు నిషేదము.

2. రాపర్థినగర్, కరుణగిరి బ్రిడ్జి ద్వారా సాధారణ వాహనములను మాత్రమే అనుమతించబడును కావున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని విజ్ఞప్తి.

3. మయూరి బ్రిడ్జి మీద నుంచి నిమర్జనం సమయంలో వాహనాల రాకపోకలు నిషేధం మరియు గణనాదుల ఊరేగింపు మయూరి బ్రిడ్జి మీదుగా అనుమతించబడదు.

4. నిమజ్జనం అనంతరం రాపర్తి నగర్, న్యూ బస్టాండ్, ఎన్టీఆర్, మమత వైపు వెళ్ళు వాహనాలు నెహ్రూ సర్కిల్ నుంచి ఎఫ్ సి ఐ గౌదాం ల మీదుగా అనుమతి లేదు. అట్టి వాహనాలు కాలవొడ్డు, త్రి టౌన్ పోలీస్ స్టేషన్, మిర్చి మార్కెట్, చర్చ్ కాంపౌండ్, చెరువుబజార్, జడ్పీ, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా వెళ్ళవలెను.

ఖమ్మం రూరల్ మండలం నుండి గణేష్ విగ్రహాల నిమజ్జనం పాయింట్ వచ్చే మార్గాలు

1. నాయుడుపేట, జలగంనగర్, పెద్ద తండా, సాయిప్రభాతనగర్, సాయి గణేష్ నగర్, సూర్య నగర్, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి ప్రాంతములోని గణనాదుల నిమజ్జనము నాయుడుపేటవైపు ఏర్పాటు చేసిన మున్నేరు నది రాంప్ ద్వారా నిమజ్జనం చేయవలెను.

2. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని తీర్దాల, మంగళగూడెం, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, గూడూరుపాడు, తనగంపాడు, కస్న తండ, కాచిరాజుగూడెం, ఎంవీ పాలెం, ఆరెకోడు, ఆరెకోడు తండ, వల్య తండ, పిట్టలవారిగూడెం, పోలేపల్లి, గోల్లపాడు, పల్లెగూడెం గ్రామాల గణనాదులు తీర్థాల వద్ద మున్నేరులో నిమర్జనం చేయవలెను.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్ సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం,నివేదనతదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు, చెవుగాని పాపారావు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**ఈనెల 7న దేవాలయంలో చండీ హెూమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో చంద్రగ్రహణం సందర్భంగా పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హెూమం ఈనెల 7న ఆదివారం రోజున నిర్వహించనున్నారు. ఈ చండీ హెూమం నిర్వహించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, ఆర్థిక బాధలు తొలగి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీ కుమారి తెలిపారు.



**దసరా ఉత్సవములలో సంస్కృతిక కార్యక్రమాలకు దరఖాస్తులు ఆహ్వానం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు శ్రీదేవి శరన్నవ నవరాత్రులు( దసరా) మహెూత్సవములలో సాంస్కృతిక కార్యక్రమాలకు ఆసక్తిగల కళాకారుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దసరా ఉత్సవములలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే ఆసక్తి గల కళాకారులు శుక్రవారం 5 లోపు తమ దరఖాస్తులను దేవస్థాన కార్యాలయంలో అందజేయాలని దేవస్థాన కార్యనిర్మాణాధికారి తెలిపారు.

## ఊరు ఓడ గణనాథుడి నిమజ్జనం వేడుకలు





**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 4 నవభూమి:** మండలంలో మండపాలలో కొలువు దీరిన గణేషుని నవరాత్రులు పూర్తి చేసుకొని భక్తుల పూజలు అందుకొని మహిళల కోలాటాలు చిన్నారుల కిరింతలు డప్పు వాయిద్యాల నడుమ గణ నాథుడు నిమర్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం నిర్వహించి గ్రామాలలో ఉన్న చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఇట్టి కార్యక్రమం నిర్వహించారు.

## 22వ డివిజన్లో గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 4:** ఖమ్మం నగరం 22వ డివిజన్ లో యువ సాయి గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో గురువారం కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 22వ డివిజన్ శ్రీరామ మందిరం సమీపంలో గణేష్ యువ కమిటీ ఆధ్వర్యంలో గత 9 రోజుల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ప్రత్యేకంగా మహిళలచే కుంకుమ పూజ నిర్వహించి తమ భక్తి భావనను చాటుకున్నారు.

## మల్కాజిగిరిలోని గణేష్ మండపాలను సందర్శించిన రాష్ట్ర బిజెపి చీఫ్ ఎన్ రామచంద్రారావు

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి ప్రాంతంలో వివిధ మండపాలను దర్శించి వినాయకుడి విగ్రహాల వద్ద రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచంద్రా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా బీజేవైఎం నాయకుడు జక్కుల కిరణ్ ముదిరాజ్ రామచంద్ర రావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# జూలురుపాడు ఖ్యాతిని దశ దిశల చాటిన డాక్టర్ మద్దిశెట్టి

- డే స్ప్రింగ్ యూనివర్సిటీ అమెరికా నుంచి అంతర్జాతీయ స్థాయిలో డాక్టరేట్
- బిర్లా యూనివర్సిటీ ఢిల్లీ నుంచి జాతీయ స్థాయిలో డాక్టరేట్
- జస్టిస్ చంద్రయ్య,బాబూ మోహన్,గద్దర్ తనయ వెన్నెల వంటి ప్రముఖుల నుంచి అవార్డులు
- ప్రఖ్యాత సినీ,సాహితీ, భాషా పరిరక్షణ సంస్థల నుంచి పలు అవార్డులు
- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా.మద్దిశెట్టిపై ప్రశంసలు



**మోదుగు ఆదమ్ /నవభూమి /జూలూరుపాడు-** ఉపాధ్యాయుడు, అధ్యాపకుడు,గురువు, ఆచార్యుడు ఇలా ఎన్ని విధాలుగా పిలిచినా స్థూలంగా విద్యాబోధకుడనే అర్థం. గురువు లేకుంటే ప్రగతి కొరవడి ప్రపంచం అంధకారంలో పోతుందన్నది కాదనలేని సత్యం. ఆధ్యాత్మిక పథంలో కూడా గురువు పాత్ర చాలా కీలకమైంది. గురువు అనగా దారి చూపే వ్యక్తి అనే అర్థం దాగి ఉంది. పాఠం చెప్పేటప్పుడు గురువు ఎంతో శాంతంగా ఉండి, తన బిడ్డల కన్నా ఎక్కువగా శిష్యులను ప్రేమించి మరింత జ్ఞానాన్ని వారికి పంచుతాడు.అందుకే తల్లి దండ్రుల తర్వాత స్థానం గురువుదే. గురువు అనే పదంలోనే చీకటి నుంచి వెలుగుకు నడిపే వాడు అని అర్థం.సంస్కృతంలో ఒక శ్లోకం వుంది. "అసతోమా సద్గమయా తమ సోమ జ్యోతిర్గమయా మృత్యోత్మ అమృతంగమయా ఓం శాంతి శాంతి:" అసత్యం నుంచి సత్యం వైపు, చీకటి నుంచి వెలుగు వైపు, మరణం నుంచి జీవం వైపు నడిపించే వాడే గురువు. వేద వేదంగాలను నాలుగు వేదాల జ్ఞానాన్ని సముపార్జించిన వ్యాస మహర్షి గురువులకు గురువు. గురువంటే సాధారణంగా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించేవాడు అనుకుంటారు. జీవితంలో ఏమాత్రం కొద్ది జ్ఞానాన్ని అందించే వారైనా గురువు కిందే లెక్క మనసంప్రదాయంలో పలు రకాల గురువులు కనిపిస్తారు. అనుభవ జ్ఞానం లేకపోయినా గ్రంథం లో ఉన్న విషయం ఉన్నది ఉన్నట్లు చెప్పేవారు బోధక గురువులు (ఉపాద్యాయులు), "దారిలో వున్న అనేక బండ రాళ్ళను ప్రజలు తొక్కుకుంటూ వెళతారు.కాని ఒక వ్యక్తి మాత్రం దానిని తీసుకెళ్ళి చెక్కి ఒక రూపం ఇస్తాడు.దానిని గుడిలో ప్రతిష్టిస్తారు. తొక్కుకుంటూ వెళ్లిన వారే మొక్కు కుంటూ వస్తారు. శిల్పి మాత్రం మరొక రాయి తీసుకెళ్ళి రూపం ఇచ్చే పనిలో వుంటాడు. ఆ శిల్పాలే ఐ ఎ యస్, ఐ పి యస్, డాక్టర్, ఇంజనీర్, లాయర్,శాస్త్ర వేత్తలు,రాజకీయవేత్తలు, మంచి బాధ్యత కలిగిన పౌరులు. ఆ శిల్పి ఉపాధ్యాయుడు". ఉపాధ్యాయ స్థాయి నుంచి (దేశాధ్యక్షుడు) రాష్ట్రపతి గా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జాతీయ స్థాయిలో ఉపాద్యాయ దినోత్సవంగా కొనియాడుతారు.ఆ రోజు ఉపాధ్యాయులను సన్మానించి అభినందనలు తెలియజేసి వారి సేవలను కొనియాడుతూ కార్య క్రమాలు నిర్వహిస్తారు.ఆ కోవకు చెందిన వారే మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన మద్దిశెట్టి లలయ్య, శాంతమ్మ ల జేష్ఠ కుమారుడు డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు.ఉన్నత చదువులు ఎం ఎ.,ఎం ఈ డి చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకొని ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. 30 సంవత్సరాలకు పైగా అందించిన సేవలో ఏనాడూ సెలవుపెట్టి ఎరుగడు. సమయ పాలన, క్రమశిక్షణకు మారుపేరు. కొన్ని వేల మంది విద్యార్థులను ఉన్నతులు తీర్చి దిద్దిన ఆయనకు సర్వీస్ లో వుండగానే ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఆనాటి జిల్లా కలెక్టర్ అరవింద్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాద్యాయ అవార్డు నుంచి మొదలుకొని పలు సేవా పురస్కారాలు ఆయన సొంతం చేసుకున్నారు. మండల విద్యాశాఖాధికారి గా పదోన్నతి పొంది ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశనం చేసి విద్యా రంగంలో విలువలకు ప్రాధాన్యత ఇచ్చే వారు. 2011లో ఉద్యోగ విరమణ అనంతరం కొంతకాలం మహాత్మా జ్యోతి బా ఫూలే గురుకుల పాఠశాలలో సేవలందించారు. మొత్తం గా "మద్దిశెట్టి జీవితం విద్యారంగానికి అంకితం" అన్నంతగా పెనవేసుకు పోయింది. ఆయన ఉద్యోగ విరమణ అనంతరం విద్యా రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా పలు స్వచ్ఛంద, సాంస్కృతిక, సాహిత్య, కళా సంస్థలు పలు అవార్డులు ,రివార్డులు పురస్కారాలు అందజేస్తున్నాయి. గల్లీ నుంచి డిల్లీ వరకు రాష్ట్ర, జాతీయస్థాయి వరకు మాత్రమే కాక అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాత డే స్ప్రింగ్ యునివర్సిటీ అమెరికా నుంచి డాక్టరేట్ పొంది జూలురుపాడు మండల ఖ్యాతిని దశ దిశల వ్యాపింపజేస్తున్నారు. ఇన బుద్ధ,అంబేద్కర్ అవార్డు, సర్వేపల్లి ప్రతిష్టాత్మక అవార్డు నుంచి విద్యారత్న,స్ఫూర్తి శిఖరం,ఉత్తమ దంపతులు వంటి పలు అవార్డులు ఆయన సొంతం. డాక్టరేట్ తో పాటు స్వర్ణ కంకణం,ఏడు బంగారు నంది అవార్డులు, ముప్పైకి పైగా జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డుల తో పురస్కారాల కే ఆయన అలంకారం గా మారిపోయారు. అవార్డులకే మణి మకుటం అయ్యారు.పలువురు ప్రఖ్యాతి పొందిన వ్యక్తులు హై కోర్టు జడ్జి జస్టిస్ చంద్రయ్య, సినీ నటుడు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ బాబు మోహన్, మరో మాజీ మంత్రి కొలుసు పార్థ సారథి, రాష్ట్ర సాంస్కృతికశాఖ సారథి ప్రజా యుద్ధ నౌక తెలంగాణ వాగ్గేయ కారుడు గద్దర్ కుమార్తె వెన్నెల వంటి వారి చేతులు మీదుగా అవార్డులు పొంది ఘనతను సొంతం చేసుకున్నారు. జూలూరుపాడు మండల పరిధిలో ఇంతగా గుర్తింపు పొంది ఈ ప్రాంత ఖ్యాతిని ఉన్నత శిఖరాలకు చాటిన వ్యక్తి మరొకరు లేరంటే అతిశయోక్తికాదు. గురువు జీవితానికి దారి దీపం దైవానికి ప్రతిరూపం గురువు. గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర అన్నట్టు తల్లి దండ్రుల తర్వాత స్థానం గురువుదే.మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ అంటారు. దైవ,మానవ స్వభావం సమ్మిళితమైన నేటి గురువులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ సభక్తి తో ప్రణమిల్లుదాం.

# ఆదివాసీ ఎమ్మెల్యేలను విమర్శిస్తే సహించేదిలేదు

- తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కోడెం వెంకటేశ్వర్లు

**గుండాల సెప్టెంబర్ 4 నవభూమి:** ఆదివాసీ ఎమ్మెల్యే లు తెల్లం వెంకట్రావు భద్రాచలం సభ్యులు ఆదిలాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు పైన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి అవగాహనా రాహిత్యం తో దుర్భషాలు చేసినటువంటి వారిపైన చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని గుండాల పోలీస్ స్టేషన్ లో కోడెం వెంకటేశ్వర్లు పిర్యాదు చేశారు. చట్టబద్ధత లేని బంజారా సుగాలి లంబాడి భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో రాజస్థాన్లో ఓసీలుగా కర్ణాటకలో బీసీలుగా మహారాష్ట్రలో ఎస్సీలుగా తెలంగాణ రాష్ట్రంలో వలసలు వచ్చి 1976లో ఎస్టిలో చట్టబద్ధత లేకుండా దొడ్డిదారిలో ఆర్టికల్ 342 పకారం ఈ లంబాడా బంజార సుగాలీలు ఎస్టీలు కాదని దానిపైన వారిని తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి న్యాయపోరాటం చేస్తున్న ఆదివాసీల ప్రజా ప్రతినిధులపై ఆదివాసీల అస్తిత్వాన్ని కించపరచే విధంగా మాట్లాడిన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పై చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఆదివాసీల 9 తెగల సమాజాన్ని మా కోసం పోరాటం చేస్తున్న నాయకులపై ఆదివాసీ నాయకత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం



సరి కాదని అన్నారు. లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఒక రాజకీయ నాయకుల్లా మాట్లాడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తున్నాదనిఅన్నారు. ప్రభుత్వం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కొడెం వెంకటేశ్వర్లు మరియు మండల కమిటీ కార్యదర్శి ఆరెం నవీను జోగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్‌కు కదిలి రావాలి

### జేఏసీ నాయకుల పిలుపు

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారం



**కొత్తగూడెం సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు జీతాలు వెంటనే పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు భూక్యా రమేష్, గుడెల్లి యాకయ్య మాట్లాడారు. గురువారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి 20,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భాస్కర్ , విజయ్ గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది: మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గజ్జలకాంతం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 4 :** మొదటిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తు అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి ఏకగ్రీవ తీర్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి ప్రజలందరి తరపున తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ ప్రాంత స్థానిక కమిటీ సభ్యులు రమణారెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ను గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గజ్జలకాంతం లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అన్ని పార్టీలను ఒప్పించి ఏకగ్రీవంగా రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం, నాయకులు లక్ష్మీ కాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్,చంద్ర శేఖర్,రమణ రెడ్డి, బి కే శ్రీనివాస్ గుండా నిరంజన్ వై నాలా ప్రవీణ్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు




# సమాజానికి కరుణ ప్రేమ సేవా తత్పరతను వారసత్వంగా వదిలి తరలిన గియాసోద్దీన్ బాబు ఖాన్

■ షేక్ అబ్దుల్ బాసిత్, కరస్పాండెంట్ మోడ్రన్ ఇఖ్రా స్కూల్





**కొత్తగూడెం సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** సమాజానికి కరుణ ప్రేమ సేవ తత్పరతను తన వారసత్వంగా వదిలేసి, శాశ్వతంగా గియాసుద్దీన్ బాబు ఖాన్ తరలి వెళ్ళిపోయారు. పరోప కారార్థం ఇదం శరీరం అనే పెద్దల ఉవాచనను అక్షరాల తన జీవితంలో ఆచరించిన మహానుభావుడు గియాసుద్దీన్ బాబు ఖాన్ . ఇటీవల ఆయన మృతి చెందారు. ఆయనకు నివాళులు అర్పిస్తూ అబ్దుల్ బాసిత్ ఇలా అన్నారు. హైదరాబాద్:కు చెందిన ప్రముఖ పరోపకారి, వ్యాపారవేత్త గియాసుద్దీన్ బాబుఖాన్ భౌతికకాయానికి బంజారా హిల్స్‌లోని మసీద్-ఎ-బాఖీలో సోమవారం (ఆగస్టు 25, 2025) అంత్యక్రియలు నిర్వహించారు. పౌరులు, పరోపకారులు, కమ్యూనిటీ నాయకులు, ఆయన చేపట్టిన ఛారిటీ కార్యక్రమాల లబ్ధిదారులు వేల సంఖ్యలో తరలివచ్చి గియాసుద్దీన్ బాబుఖాన్‌కు నివాళులర్పించారు. గియాసుద్దీన్ బాబుఖాన్ మరణం హైదరాబాద్‌కు తీరని లోటు. పేదలకు విద్య అందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ట్వీట్ చేశారు. హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ కుటుంబాల్లో ఒకటైన బాబుఖాన్ కుటుంబంలో జన్మించిన గియాసుద్దీన్, తాను వారసత్వంగా పొందిన సేవా భావాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా దానిని మించిపోయారు. ఆయన తండ్రి, ఖాన్ బహదూర్ అబ్దుల్ కరీం బాబుఖాన్ తల్లి షెహజాది బేగం, హైదరాబాద్ కీర్తిని మరింత గుర్తింపు ఇముడించడంలో సహాయపడిన వంశానికి చెందినవారు. 1993లో, ఆయన హైదరాబాద్ జకాత్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు, ఇది వేలాది కుటుంబాల చదువులకు అనంతరం ఉపాధి అవకాశాల పుట్టగా మారింది. మారుమూల గ్రామాల్లోని పాఠశాలల ద్వారా, పట్టణ మురికివాడల్లోని ఆంగ్ల మాధ్యమ సంస్థల ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ద్వారా, ట్రస్ట్ విద్యకు అందుబాటు లేని పిల్లల కోసం నీడగా, ఆసరాగా, ఆశగా నిలిచింది. దీని సోదర సంస్థ అయిన ఫీడ్ వేలాది మంది విద్యార్థులకు అవకాశాలను కల్పించింది, వారు ఈ రోజు గియాసుద్దీన్ సృష్టించిన అవకాశాల వల్లే తమ కు జీవితంలో విజయం లభించిందని చెబుతారు. ఆయన వేలాది పేద విద్యార్థులు, ప్రతిభావంతులు ఉన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించి, ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కల్పించారు. తన 32 ఏళ్ల దాతృత్వ సేవల్లో ఆయన లక్షలాది పేదలకు ఆర్థిక సహాయం చేశారు.

అతని దృష్టిలో, ఛారిటీ అనేది సామాజిక సాధికారత అంశం. గియాసుద్దీన్ ఛారిటీని కేవలం సహాయంగా చూడలేదు. ఆయన దానిని సాధికారతగా చూశారు. ఆయన పేదలను మాత్రమే కాకుండా, ఎక్కువగా పట్టించుకోని వారిని కూడా పట్టించుకున్నారు: వితంతువులు, అనాథలు, గొంతులేని కుటుంబాలు. ఆయన మార్గదర్శకత్వం లో తమ జీవితాలను తీర్చిదిద్దుకున్నారు. ట్రస్ట్ ఒక వితంతు పునర్వివాహ కార్యక్రమాన్ని ప్రారంభించి, మహిళలు గౌరవంగా తమ జీవితాలను తిరిగి నిర్మించుకోవడానికి సహాయపడింది. ప్రభుత్వ-సహాయక వివాహ పథకం "షాదీ ముబారక్"ను సూచించినది కూడా గియాసుద్దీనే, ఇది కూడా ఆయన కార్యక్రమాల నుండి ప్రేరణ పొందింది. ఆయన ఒక బిల్డర్ కూడా, బాబుఖాన్ ప్రాపర్టీస్ అండ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా, ఆయన దక్కన్ టవర్స్ బాబుఖాన్ ఎస్టేట్ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ స్కైలైన్‌ను మార్చే తన కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి మద్దతుగా డ్యామ్‌లు, వంతెనలు, పరిశ్రమల నిర్మాణానికి కూడా సహకరించారు. ఆయన గురించి ప్రజలను అడిగితే, వారు ముందుగా భవనాలు లేదా సంస్థల గురించి మాట్లాడరు. ఆయన వినే విధానం, ఆయన చూపే శ్రద్ధ , పలకరించే విధానం, ఆయన ప్రతి విద్యార్థి, వితంతువు, లేదా తన వద్దకు వచ్చిన ప్రతి కుటుంబాన్ని ఒక వ్యక్తిగా, గౌరవానికి అర్హుడిగా..... కరుణతో ప్రేమతో సేవా తత్పరతతో మసలే, ఇది విధానాల పై మాట్లాడుతారు. ఆయన కరుణను ఆచరణలో చూపారు. ఆయన సంతానం గియాసుద్దీన్‌కు ఆయన భార్య, షుజాత్ బాబుఖాన్, పిల్లలు, మోహ్సిన్, అస్రా, మన్సూర్, ముస్తఫా ఉన్నారు. వీరిలో ప్రతి ఒక్కరూ వ్యాపారంలో, సేవలో ఆయన దార్శనికతను ముందుకు తీసుకువెళుతున్నారు. ఆయన తన బేగంపేటలోని గొప్ప బంగ్లాను ఛారిటీకి అంకితం చేస్తానని ప్రకటించారు. ఆయన వేరే ఇంటికి మారిన రోజు నుండి ఆ ఇంటికి అద్దె చెల్లించడం కొనసాగించారు. ఇది ఆయన వ్యక్తిత్వాన్ని .... అనేక సుగుణాలలో ఇది ఒకటి. ఇంకా లెక్కలేనన్ని ఉన్నాయి, కానీ ఆయన అనేక సహాయ , సామాజిక పునరావాస ప్రాజెక్టులు నిరుపేదలపై లేదా ప్రకృతి వైపరీత్యాలు ,మత ఘర్షణల వల్ల ప్రభావితమైన వారిపై చూపిన నిర్మాణాత్మక ప్రభావం సాటిలేనిది. సంపద తరచుగా దాచుకునే ఈ ప్రపంచంలో, నిజమైన సంపద ఇవ్వడంలో ఉందని ఆయన ఆచరణలో చూపారు. ఆయన జీవితం దాతృత్వపు పందిరి, దాని నీడలో లెక్కలేనన్ని జీవితాలు ఆశ్రయాన్ని పొందాయి. ఆయన లేని లోటు తీవ్రంగా ఉంటుంది, కానీ ఆయన మూలాలు సంస్థలలో, కమ్యూనిటీలలో, ఆయన జీవితాలను తాకిన ప్రతి ఒక్కరి హృదయాలలో లోతుగా పాతుకుపోయాయి.

హైదరాబాద్ జకాత్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ .... గియాసుద్దీన్ బాబుఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. సేవల పరిధి విస్తరించింది. పేద, అర్హులైన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఆయన వెతికి పట్టుకుని వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఎలాగైతే ఒక రాయిని చెక్కి వజ్రంగా మార్చుతారో, అదేవిధంగా ఆయన విద్యార్థులను తీర్చిదిద్దారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పల్లెపల్లెల్లో గుడిసెల్లో, మురికివాడల్లో, వర్షంలో కారుతున్న పెంకుటిళ్ళలో నివసించే ప్రతిభావంతులైన పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించిన ఘనత గియాసుద్దీన్ బాబుఖాన్ కు దక్కుతుంది. దీనితో వారి తల్లిదండ్రులు కలలో కూడా ఊహించని వారి కలలు నెరవేరాయి. ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఎంబీఏ మరియు ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో చేరాలనుకునే ప్రతిభావంతులైన విద్యార్థులకు గియాస్ సాహిబ్ ట్రస్ట్ సహాయం చేసింది. ఈ విద్యార్థులలో చాలామంది ఇప్పుడు సమాజానికి ఆస్తిగా మారారు. వారిలో కొందరు ఇంజనీరింగ్ కోర్సులో నాలుగు సంవత్సరాలు స్కాలర్‌షిప్ పొంది, తర్వాత సొంత విద్యా సంస్థలను స్థాపించారు. ఈ పిల్లల పురోగతి, విజయాన్ని చూసి గియాస్ సాహిబ్ తన సొంత పిల్లలు విజయం సాధించినంతగా సంతోషపడేవారు. అనాథలు ,వితంతువుల పట్ల ఆయనకు ఉన్న సానుభూతి, వారి కోసం ఆయన పడిన తపన నిజమైన ముస్లిం లక్షణాలు. అనాథ పిల్లలు గియాస్ సాహిబ్‌ను చూస్తే, తమకు దూరమైన తండ్రి తిరిగి వచ్చినట్లుగా సంతోషపడేవారు. యువ వితంతువుల వివాహాలను ప్రోత్సహించడం అనేది నిరాశ్రయులైన మహిళలకు పునరావాసం కల్పించడమే కాకుండా సమాజాన్ని చెడు మార్గం నుండి కాపాడటానికి ఒక గొప్ప పోరాటం. హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఆయన స్థాపించారు. ఇది నిస్సందేహంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అసాధారణ విద్యా ప్రాంగణం. ఇక్కడి నుంచి ఇంటర్ చదివిన విద్యార్థులు చాలామంది డాక్టర్లు మరియు ఇంజనీర్లు అయ్యారు. గియాస్ సాహిబ్ హైదరాబాద్ జకాత్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్, జీబీకే ట్రస్ట్ , ఫీడ్ తరపున చాలా పాఠశాలలను స్థాపించారు. చాలా పాఠశాలలకు ఆర్థిక సహాయం అందించారు. వాటిలో చాలావరకు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణలో మైనారిటీల రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించబడ్డాయి. వైఎస్ఆర్ గియాసుద్దీన్ బాబుఖాన్‌కు ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ ప్రభుత్వ అవార్డును ఇచ్చి సత్కరించారు. అంతేకాకుండా, 2014లో తెలంగాణ ప్రభుత్వం మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేషనల్ అవార్డును కూడా ప్రదానం చేసింది.

# సమగ్రశిక్ష ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలి

### సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 4 నవభూమి జిల్లా బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యాశాఖ సమగ్రశిక్ష లో 590 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో జిల్లా కార్యాలయం నందు పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, కో ఆర్డినేటర్ లు, కెజిబివి సిబ్బంది, యూ ఆర్ ఎస్ సిబ్బంది, యం ఐ యస్ కో ఆర్డినేటర్ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు, ఐ ఇ ఆర్ పి లు, సి ఆర్ పి లు పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్ లు, మెసెంజర్ లు పనిచేస్తున్నారు. ప్రతి నెల ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పాటుగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా క్రమం తప్పకుండా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు (ఎస్పిడి) గారు ఆదేశించి ఉన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క నెలలో కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు అందలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖలో చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న సమగ్రశిక్ష సిబ్బందికి సకాలంలో జీతాలు చేసి పంపించడంలో కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికే కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆర్థిక భారంతో బాధ పడుతున్నారని, వారికి ప్రమాదవ శాత్తు ఏదైనా జరిగితే కనీసం ఎక్స్ గ్రేషియా కూడా ఇవ్వట్లేదని, పని భారం మాత్రం ఎక్కువ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమగ్రశిక్ష ఉద్యోగుల జీతాల బిల్లు ప్రతినెల ఒకటో తేదీకి ముందే రాష్ట్ర కార్యాలయానికి పంపించి సకాలంలో జీతాలు అందేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి గారికి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు చందర్లాల్, కార్యనిర్వాహక అధ్యక్షులు పి సిద్దయ్య, ప్రవీణ్, వెంకటరమణ, శ్రావణి, రవి తదితరులు పాల్గొన్నారు

# మై హెూమ్ భూజ గణేష్ లడ్డుకు రికార్డు ధర

### - 51.7 లక్షలకు దక్కించుకున్న కొండపల్లి గణేష్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 4:** రాయదుర్గంలోని మై హెూమ్ భూజ గేటెడ్ కమ్యూనిటీలోని వినాయక మండపం వద్ద గురువారం



గణేష్ లడ్డూ వేలం పాట హెూరా హెూరీగా సాగింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డు వేలం పాట ప్రారంభించగా పలువురు పోటీ పడ్డారు. ఖమ్మం జిల్లా ఇల్లందు గ్రామానికి చెందిన గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత కొండపల్లి గణేష్ రికార్డు స్థాయిలో 51 లక్షల 7 వేల 777 రూపాయలకు దక్కించుకున్నాడు. గత ఏడాది రూ.29 లక్షలకు గణేష్ లడ్డును కైవసం చేసుకున్న కొండపల్లి గణేష్ ఈసారి మరింత భారీ మొత్తానికి దక్కించుకున్నాడు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- గ్రామ గ్రామాన సీపీఐ జెండా ఎగరాలి
- ఫారెస్ట్ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలి
- రాష్ట్రానికి కేటాయించిన యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు





**పాల్వంచ సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిది:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటుదామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాదం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రాంతంలో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలు ఎదురుకుంటున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీనీ మరింత విస్తరణకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రతి గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా గ్రామాల్లో కార్యకర్తలను ప్రజలను సిద్ధం చేయాలని కోరారు. పోడు సాగు దారుల పట్ల ఫారెస్ట్ అధికారుల కవ్వింపు చర్యలు తక్షణమే మానుకోవాలని, ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి పంటను ధ్వంసం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారులు వైఖరి మార్చుకోకుంటే ప్రతిఘటన పోరాటాలు తప్పవని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమై పంటలు సీజన్ నడుస్తున్న వ్యవసాయానికి సరిపడా యూనియన్ సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని తక్షణమే రాష్ట్రానికి కేటాయించిన పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ద్రుష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. లిఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు, నాయకులు నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, మనేం వెంకన్న, వేములపల్లి శ్రీను, బానోత్ రంజిత్, కొంగర అప్పారావు, చందూలాల్, మాజీ సర్పంచ్ లు భూక్యా విజయ, హరి, రమేష్, మరియమ్మ, లచ్చిరాం, పోలబోయిన వెంకటేశ్వర్లు, నిట్ట అమృతరావు, జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలతో డిఎస్పీ రహమాన్ సమావేశం

- మిలాదున్నబి కార్యక్రమం 14కు వాయిదా
- నిబంధనలు పాటించండి, డి ఎస్పీ రహమాన్





**కొత్తగూడెం సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాబోయే గణేష్ నిమజ్జనం మిలాద్ ఉద్ నబీ పండుగల గురించి గురువారం గణేష్ నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలతో డి ఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ సమావేశం నిర్వహించారు. ఈ క్రింది సూచనలు ఇచ్చారు. డీజే లు అనుమతించేది లేదని, ఏదైనా సమస్యలు తలెత్తితే ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు బాధ్యత వహించాలని, చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. మస్జిద్ దగ్గర శబ్దాలు చేయవద్దని అన్ని విగ్రహాలు వీలైనంత త్వరగా నిమజ్జన ప్రదేశానికి చేరుకోవాలని. పిల్లలను ఇమ్మర్షన్ పాయింట్‌కి అనుమతించవద్దని సూచించారు. ఊరేగింపులో తీసుకునేటప్పుడు నిర్వాహకులందరూ రోడ్డుకు ఎడమవైపు ఉండాలని. ఎవరూ ట్రాఫిక్ సమస్యలను సృష్టించవద్దన్నారు. ఎవరైనా అతివేగంతో, బైక్‌లతో శబ్దాలు చేస్తే, వారు చట్ట ప్రకారం బాధ్యత వహించాలన్నారు. ముస్లిం పెద్దలు గణేష్ పండుగ కారణంగా మిలాద్-ఉన్నబీ కార్యక్రమాలను 14 తేదికి వాయిదా వేశారు. మైనర్ లకు డ్రైవింగ్ కు వాహనాలు ఇవ్వడం శిక్షార్హమైనది, కాబట్టి పోలీసులు దానిని కఠినంగా అమలు చేస్తారని హెచ్చరించారు. నిమజ్జనాలను సజావుగా చేసేందుకు ప్రతి నిర్వాహకులు పోలీసు సూచనలను పాటించాలన్నారు. ప్రతి నిర్వాహకుడు అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్పీ రహమాన్ కోరారు

# వినాయక మండపాలను సందర్శించిన మల్లి బాబు యాదవ్

- గణనాథునికి పూజలు అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి

**కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 4 :** కామేపల్లి మండలంలో పలు వినాయక మండపాలను డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ గురువారం సందర్శిం చారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని ముదిరాజ్ బజార్ సెంటర్, డిబి సెంటర్,కుమ్మరి బజార్ సెంటర్, బస్టాండ్ సెంటర్, కొమ్మినేపల్లి కొత్త కాలనీ సెంటర్ లో వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి మహా అన్నదానం కార్యక్రమ ను ప్రారంభించా రు.అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలతీతంగా వర్గాలకతీతంగా పిల్లలు పెద్దలు యువకులు వినాయక నవరాత్రులను ఉత్సాహంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఇదే విధంగా ఈనెల 6న జరిగే నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి తప్పిదాలు ప్రమాదాలు లేకుండా జరుపుకున్నప్పుడే ఆ వినాయకుడిని భక్తితో కొలిచినట్లు లెక్క అని తెలిపారు.గత రెండు నెలల నుండి వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో విఘ్నాలకు ఆధిపత్యం వహిస్తున్న ఆ గణనాధుని కొలిచిన రోజు నుండి ఈనాటి వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులు కుంటలు నిండి రైతుల కళ్ళల్లో ఆనందాలు, వచ్చాయని, సంతోషంగా ఉన్నారని హర్షం



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్,షేక్ రబ్బానీ పాషా,షేక్ నాగుల్ మీరా,భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు,బోడ గణేష్,బోడ రాజు,శీలం పుల్లయ్య,బానోతు లక్ష్మ, మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరపయ్య,షేక్ సొందు,రాయల నాగ శంకర్, తురక బిక్షం,రాయల వెంకన్న, యండ్ర సత్యం,రాయల ఉపేందర్, మనో, రవి, హరి, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, బద్దల సంగయ్య, గూడూరు నాగరాజు,పల్లె సంగయ్య,పల్లె వెంకటనారా యణ,చింతల వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటయ్య, పోతనబోయిన వెంకన్న, ఐతన బోయిన వీరభద్రం,గూడూరు ముత్తిలింగం,షేక్ మీరంజాని, దూగుంట్ల వెంకన్న,కానుగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.